రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## కొమురయ్య పోరాట పటిమ

# స్ఫూర్తిదాయకం

### రైతుల హక్కుల సాధన కోసం ఎన్నో త్యాగాలు చేశారు

### జయంతి వేడుకలలో వక్తల ఉద్ఘాటన



మేడ్చల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి చంద్రావతి, బిసి అభివృద్ధి అధికారి ఝాన్సీరాణి, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి డిఆర్‌ఓ చంద్రావతి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనకు నివాళులు అర్పించారు. దీనిలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి ఝాన్సీరాణి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారికంగా కలెక్టరేట్‌లో పాల్గొని వారు దొడ్డి కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా బిసి అభివృద్ధి అధికారి టి.ఝాన్సీరాణి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య రైతుల హక్కుల కోసం పోరాడారని అన్నారు. 1946లో జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలకపాత్ర నిర్వహించారని అన్నారు. అన్యాయాలకు ఆయన వ్యతిరేకంగా పోరాటాలు చేసి అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి గొంగల్ల తిరుపతి వెంకటేశ, ఉపాధ్యక్షులు దయ్యాల గట్టయ్య, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**వికారాబాద్, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు అన్నారు. వికారాబాద్ మండలంలోని పెండ్లిమడుగు గ్రామంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కృషితో మంజూరైన ఎంపి నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ పెద్ద సంతోష బుచ్చయ్య భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ, ఏ పల్లెలో చూసిన కేంద్ర ప్రభుత్వ మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని అన్నారు. కేంద్రం నిధులతో పనులు చేపడితే, కాంగ్రెస్ వారు మేము చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు చాలా తెలివైన వారని, ఎవరూ అభివృద్ధి చేశారో వారికి తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ మండలం అధ్యక్షులు శివరాజ్ గౌడ్, మాజీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలే టార్గెట్

### ప్రజల ముంగిట పాలన

### ఒకే రోజు 531 గ్రామాల్లో సభలు!

- రంగారెడ్డి జిల్లాలో జోరుగా ప్రజా పాలన..
- తుమ్మలూరులో స్వయంగా పర్యవేక్షించిన సీఎస్
- అన్నిశాఖల అధికారులు కదిలిరావడంతో స్థానికుల హర్షం
- ప్రజల నుంచి అర్జీల వెల్లువ
- ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని అధికార యంత్రాంగం హామీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉధృతంగా సాగుతోంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు ఏకంగా 531 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి అధికారులు రికార్డు సృష్టించారు. ఈ సభల ద్వారా ప్రభుత్వ యంత్రాంగం నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుంది.

**తుమ్మలూరు సభలో సీఎస్ సందడి**

మహేశ్వరం మండలం తుమ్మలూరులో జరిగిన గ్రామసభకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన స్వయంగా లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

**ఆరు గ్యారంటీలపైనే ప్రధాన చర్చ**

ఈ గ్రామసభల్లో ప్రధానంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపైనే విస్తృత చర్చ జరిగింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అమలుపై అవగాహన కల్పించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాల అందజేతపై చర్చించారు. గ్రామాల వారీగా ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారుల వివరాలను అధికారులు బహిరంగంగా వెల్లడించి పారదర్శకత చాటుకున్నారు.

**అధికారుల హామీ**

తమ గ్రామానికే అధికారులు రావడంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సమస్యలను విన్నవించుకున్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల ఇబ్బందులను అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని నమోదు చేసుకున్న అధికారులు, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 7న బచావో బస్ భవన్

### విజయవంతం చేయాలని జెఏసి పిలుపు



హకీంపేట్ ఆర్టీసి డిపో వద్ద జెఏసి ఆధర్యంలో సమ్మె కరపత్రాల పంపిణీ చేస్తున్న నేతలు

**శామీర్‌పేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీన బచావో-బస్‌భవన్ కార్యక్రమాన్ని ఆర్టీసి జెఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున హకీంపేట్ ఆర్టీసి డిపో నుంచి ఆర్టీసి ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జెఏసి రీజినల్ చైర్మన్ గోపు శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ ఆర్టీసి డిపో ముందు ఉద్యోగులు నిరసనలు తెలిపారు. సమ్మె కరపత్రాలను పంపిణీ చేసి అదే విధంగ ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్న బచావో-బస్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆర్టీసి సంస్థ తరపున బస్‌భవన్‌ను నిర్మించుకుని దశాబ్దాల పాటు ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడ ఆర్టీసి యాజమాన్యం కార్మికులకు, సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను కొనసాగిస్తూ వస్తుందన్నారు. ఈ బస్‌భవన్‌ను ఎ బ్లాక్, బి బ్లాక్‌ల పేర్లతో ఎ బ్లాక్‌ను ఆంధ్రప్రదేశ్ ఆర్టీసికి, బి బ్లాక్‌ను తెలంగాణ ఆర్టీసి కేటాయించి కార్యకలాపాలు కొనసాగుతున్న క్రమంలో అకస్మాత్తుగా మార్చి 31న బస్‌భవన్‌కు చెందిన బి బ్లాక్ కార్యాలయంను జిఎస్‌టి శాఖ వారికి, ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ వారికి ఏకపక్షంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని దీన్ని నిరసిస్తూ ఆర్టీసి ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ నెల 7వ తేదీన బచావో బస్‌భవన్ కార్యక్రమానికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని ఆర్టీసి డిపోల గేట్ల వద్ద ధర్నాలు నిరసన ప్రదర్శనలు పెద్ద ఎత్తున నిర్వహించాలని జెఏసి నాయకులు పిలుపు నిచ్చినట్లు వారు తెలిపారు. డిపో జెఏసి నాయకులు, పలువురు ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీర శైవ సమాజానికి అండగా ఉంటా

### వీరశైవ బసవ భవన్ ప్రారంభోత్సవ సభలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్న వీరశైవ సమాజానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శ్రీ జగజ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఎన్నేపల్లిలో కొత్తగా నిర్మించిన వీరశైవ బసవ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ, శ్రీ జగజ్యోతి బసవేశ్వర విద్యా సంస్థ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించే ధార్మిక, ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలకు తన వైపు నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. వీరశైవ సమాజం సభ్యులు ఐక్యతగా ఉండి నిర్మించిన బసవ భవన్ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. సమాజానికి ఉపయోగపడే విధంగా బసవ భవనాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యాసంస్థ అధ్యక్షుడు ఎన్.బస్వరాజ్ మాట్లాడుతూ, బసవేశ్వరుడి బోధనలు, ఇతర ఆధ్యాత్మిక విద్యతో పాటు ఆధునిక విద్యను ప్రాంత వాసులకు చేరువ చేయాలనే ఉన్నత లక్ష్యంతో శ్రీ జగజ్యోతి బసవేశ్వర విద్యా సంస్థ ఏర్పాటైందని అన్నారు. ఎలాంటి లాబాపేక్ష లేకుండా ఆధ్యాత్మిక, ధార్మిక విద్యాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యంగా విద్యా సంస్థ కృషి చేస్తుందని చెప్పారు. విద్యా సంస్థ, వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిర్మించిన వీర శైవ బసవ భవనాన్ని పేదలు వివిధ కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు ఉపయోగపడేలా నిర్మించామని అన్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని విద్యాభివృద్ధికి వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు వీరశైవ ఆగమ పండితులు మఠపతి సాంబశివశర్మ, బస్వరాజ్ స్వామి, దైవజ్ఞ విశ్వేశ్వర్, మఠం చంద్రశేఖర్, పులుమద్ది మల్లేశం, పార్వతయ్య స్వామి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.




మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

ఈ సందర్భంగా ముఖ్యతిథులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు ఆకుల మహేష్ కుమార్, విద్యాసంస్థ బాధ్యులు అప్ప విజయకుమార్, కౌకుంట్ల వీరేశం, శుభప్రద్ పటేల్, ఎస్ ఆత్మలింగం, చెక్క వీరన్న, పటేల్ సంపూర్ణ ఆనంద్, కేటీ సంగప్ప, మిర్యాణం శివకుమార్, సమాజం బాధ్యులు విద్యాసాగర్ విజయకుమార్, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## జల్సాల కోసం తల్లి, సోదరి ఆభరణాలే దొంగతనం

### ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన కంచన్‌బాగ్ పోలీసులు

**సైదాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** జల్సాలకు అల వాటు పడిన ఒక యువకుడు తమ ఇంట్లోనే బంగా రు ఆభరణాలు దొంగతనం చేసిన సంఘటన కాంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చాంద్రాయణ గుట్ట ఏసిపి ఎ.సుధాకర్ శుక్రవారం కాంచన్‌బాగ్ పోలీ స్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వై.కమల్ కుమార్, డిఎస్ఐ కె.రాజుతో కలిసి దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.... హఫీజ్ బాబానగర్‌లో నివాసముంటున్న మహ్మద్ రహమత్ షరీఫ్(56) జనవరి 17వ తేదీన తన భార్య, కుమార్తెకు చెందిన 3 బంగారు నక్లెస్‌లు, రెండు బంగారు గొలుసులు ఇంట్లో ఉన్న బీరువాలో పెట్టాడు. అనంతరం 29వ తేదీన తిరిగి బీరువా తెరచి చూడగా బంగారు ఆభర ణాలు కనిపించలేదు. దీంతో కాంచన్‌బాగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.






నగరంలోని ప్రధాన చర్చిల్లో గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మానవాళి పాప పరిహారం కోసం సిలువపై ప్రాణ త్యాగం చేసిన జీసస్‌ను స్మరిస్తూ శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను జరుపుకొన్నారు.

# గంట గంటకూ కరెంట్ కట్



### మోమిన్ పేట్‌లో వ్యాపారులు, విద్యార్థుల బెంబేలు..

**మోమిన్ పేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వేసవి సెగలు మొదలవ్వకముందే మోమిన్ పేట్ మండలంలో విద్యుత్ కోతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోనూ నిత్యం గంట గంటకూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో డిమాండ్ పెరుగుతుందని తెలిసినా, ముందస్తు ప్రణాళికలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నిరక్ష్యం నీడలో..**

ప్రస్తుతం మనిషి దైనందిన జీవనం విద్యుత్ తోనే ముడి పడి ఉంది. ఇంట్లో ఫ్యాన్లు, కూలర్లు, మిక్సీల నుంచి మొబైల్ ఛార్జింగ్ వరకు ప్రతిదానికీ కరెంటు అత్యవసరం. అయితే, సాయంత్రం వేళల్లో సమయపాలన లేకుండా విద్యుత్ నిలిచిపోతుండటంతో పసిపిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. అటు వ్యాపారులు, ఇటు పరీక్షల సమయంలో విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

**సిబ్బంది కొరత..**

నాలుగు గ్రామాలకు కలిపి ఒకే లైన్‌మెన్ ఉండటం వల్ల ఎక్కడైనా చిన్న మరమ్మతులు జరిగినా పునరుద్ధరణకు గంటల సమయం పడుతోంది. చీటికి మాటికి కరెంటు తీస్తూ నరకం చూపిస్తున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఏఈ స్పందించి, నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## లోడు పెరిగితే బండ పడిందే

- -గోదాములు ఇళ్లల్లో జాగ్రత్తలు తప్పనిసరి
- -అదనపు లోడ్ పడకుండా ఏర్పాట్లు
- -షార్ట్ సర్క్యూట్ నివారణకు ముందస్తు చర్యలు
- -రెండేళ్లకోసారి విద్యుత్ తీగల తనిఖీ తప్పనిసరి

**హైదరాబాద్, ఏప్రిల్ 3 ,ప్రభాతవార్త:** ఎండలు మండుతున్నాయ్.. ప్రతిఇంట్లో కూలర్లు, ఏసీల వాడకం ప్రారంభమైంది. తక్కువ ధరలకే మార్కెట్‌లో లభిస్తున్న ఏసీలు,కూలర్లు, ఫ్రిజ్‌లను వాడేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ధర తక్కువగా ఉన్న విద్యుత్ పరికరాల వాడకంతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు ఎలక్ట్రికల్ నిపుణులు. వేసవికాలంలో షార్ట్ సర్క్యూట్స్ విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మండుతున్న ఎండలకు మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువేనని, కాస్త జాగ్రత్తలు తీసు కుంటే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసు కోవచ్చునని విద్యుత్‌శాఖ తనిఖీ అధికారులు తెలుపుతున్నారు.ఎండకాలంలో గోదాములు, ఆఫీసులు,ఇళ్లలో విద్యుత్ ప్రమాదాలు జరగ కుండా పలు జాగ్రత్తలు తీసుకోల్సిందేనని పేరొ ్కంటున్నారు. ముఖ్యంగా వాణిజ్యకే ంద్రాలు, దుకాణాలు,బహుళ అంతస్తులు, గోదాముల్లో జరుగుతుంటాయని మాల్స్,దుకాణాలు మూసి వేసేముందు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివే యాలని సూచిస్తున్నారు. ఏటా ఇళ్లు, కార్యాల యాల్లో విద్యుత్ వైరింగ్ సిస్టమ్ లైసెన్స్ తీసు కున్న టెక్నిషియన్ల్లతో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చునని తెలుపుతున్నారు. చాలా వరకు ఏళ్ల తరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్ బాక్ ్సలు పాతవే వాడుతుం టంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నా యని అధికారులు తెలుపుతున్నారు.

**వైరింగ్‌లో జాగ్రత్తలు..**

విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎ స్‌ఐ ప్రమాణాల సామాగ్రినే ఉపయోగించాలి. ఏవస్తువు వాడేందుకు ఎంత విద్యుత్ అవసరప డుతుందో తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహారణకు 10 యాంప్స్ విద్యుత్ వినియోగించే చోట 20యాం ప్స్ విద్యుత్ బారం పడే పరికరాలు ఉపయోగిస్తే తీగలు కాలిపోయే అవకాశం ఉంది. ఇళ్లలో, ఆఫీ సుల్లో అవసరమున్న మేరకు తగిన తోడ్ ఉన్న విద్యుత్ తీగలు ఉపయోగించాలి. నాసిరకం పర కరాలు వాడటం వల్ల విద్యుత్ వృధా అవు తుందని గుర్తించాలి. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతిఇంట్లో చిన్న వాణి జ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాల కోసం సరిప డితంత ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ,ఉష్ణోగ్రతపై ఎర్తింగ్ సిస్టమ్ ఆదారపడుతోంది. ఎండాకాంలో రక్షణ పరిక రాలు సరిగ్గా పనిచేయాలంటే ఎర్త్ ంగ్‌ను సరైన పద్ధతిలో ఉంచేందుకు నీరు దొడ్డు ఉప్పు ఉప యోగించాలి. గృహాలు,కార్యాలయాల్లో విద్యుత్ వాడేందుకు పిన్నులు,ప్లగ్‌లు,సాకెట్లను మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్‌బోర్డ్‌కు ఎక్కువ ప్లగ్ లు ఉపయోగించడంతో లోడ్ పెరుగుతుంది. ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకో వాలి. అందుకు తగినట్లు వైరింగ్ ఏర్పాటు తర్వా తే ఏసీలు,వాటర్స్ హీటర్స్, మైక్రో ఓవెన్ ఇతర ఎలక్ట్రిల్ వస్తువులు ఉపయోగించాలి.



## హరీష్‌రావుకు ఘన స్వాగతం..

**షాద్‌నగర్ రూరల్, ఎప్రిల్ 3 ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గం కోస్గీ మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో వెలసిన గురు లోకానందు సంత్ మహారాజ్ దేవస్థాన జాతర ఉత్సవాలకు వెళుతున్న మాజీ మంత్రి హరీష్ రావుకు పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. హైదరాబాద్ నుంచి కన్వాయ్‌లో బయలుదేరిన ఆయనకు షాద్‌నగర్ బైపాస్ రోడ్డు లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు, ఫరూఖ్‌నగర్, చౌదరిగూడ మండలాలల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు. అభిమానులు పెద్ద ఎత్తున ఆయనపై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, రాష్ట్ర సహకార సంఘం మాజీ ఛైర్మన్ రాజావరప్రసాద్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు మిట్టు నాయక్, రాంబల్‌నాయక్, షాద్‌నగర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



హరీష్‌రావుకు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**కుల్కచర్ల, ఏప్రిల్, 3 ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని సర్పంచ్ చంద్రభూపాల్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన బోయిని లక్ష్మి ఆంజిలయ్య, కసాబ్ నరింగ్‌రావు, బంగరి స్వరుప నరేస్‌లకు వారు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, సినియర్ నాయకులు భీమయ్య, వార్డు సభ్యులు కృష్ణయ్య, సర్దర్, అంబదాస్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న నేతలు

## ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పేదలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నేరవేరుస్తుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ ప్రతాప సింగారం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్దం కుమార్, ఆబేద బేగం, పి. చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్ గౌడ్, గ్యార సురేశ్, చంద్రమౌళి, మోహన్‌రెడ్డి, నత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## ఆకుతోటపల్లిలో వైభవంగా శోభాయాత్ర

**ఆమనగల్లు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. హనుమాన్ జయంతి పురస్కరించుకుని సర్పంచ్, న్యాలపట్ల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యం వహించిన ఈ కార్యక్రమంలో యువకులు, చిన్నారులు, మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డీజే సౌండ్‌తో హనుమాన్ గీతాలు, జైశ్రీరాం నినాదాలు, భక్తుల కోలాహలంతో ఆకుతోటపల్లి పురవీధులన్నీ దద్దరిల్లిపోయాయి. గ్రామంలోని ప్రధాన ఆలయం భక్తుల రాకతో కిటకిటలాడింది.



శోభాయాత్రలో పాల్గొన్న సర్పంచ్

## అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం

**షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలో అదృశ్యమైన మమత ఆచూకీ లభించిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ యువతికి మతిస్థిమితం సరిగా లేక శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం పట్టణంలోని సాయి బాలాజీ వెంచర్‌లో ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఆమె క్షేమంగా తిరిగిరావడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపిల్చుకున్నారు.



యువతిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

## వైభవంగా దేవతా విగ్రహాల ప్రతిష్ట

**పూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పూడూరు మండలం బార్లావుపల్లిలోని స్థానిక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం దేవతా విగ్రహాల ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ధ్వజస్తంభంతోపాటు నవగ్రహ, ఎల్లమ్మదేవి, నందీశ్వర దేవతల విగ్రహాలను ప్రతిష్టించారు. గత మూడు రోజులుగా గ్రామంలోని శివాలయం, హనుమాన్ మందిరంతోపాటు నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయాల్లో యజ్ఞాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు పూర్ణాహుతితో ప్రతిష్టా కార్యక్రమాలు ముగిశాయి. సాయంత్రం ఎల్లమ్మ తల్లికి బాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్ల మధ్య భక్తులు బోనాలు సమర్పించారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. చెన్‌గోముల్, రేగడి మామిడిపల్లి, బార్లావుపల్లి తదితర గ్రామాల భజన మండళ్లు పాల్గొని సంకీర్తనలు ఆలాపించారు.



ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

## దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం

**హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతార్త:**

సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి ఆశన్న అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు.ఈకార్యక్రమం లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడాకారులకు అవకాశం కల్పించాలని ఆందోళన

**జూబ్లీహిల్స్, ఎప్రిల్ 3, ప్రభాతవార్త:**

సన్ రైజర్స్ జట్టులో తెలంగాణ క్రీడాకారులకు అవకాశం కల్పించాలని టిడిసిప మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7లోని సన్ రైజర్స్ కార్యాలయం ముందు ఓయూ విద్యార్థులతో కలిసి వెంకటేశ్వర రెడ్డి ప్లకార్డులు ప్రదర్శిస్తూ శాంతియుత నిరసన తెలియజేశారు. అనంతరం వినతి పత్రాన్ని సన్ రైజర్స్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. వెంకటేశ్వర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అన్యాయం జరిగితే ఎదిరించండి

### కొమురయ్య పోరాటాలు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే కాలే యాదయ్య



కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** అమర వీరుడు దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్లలో ఆయన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 1946లో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సమయంలో తన ప్రాణాలను ఆర్పించి రైతుల హక్కుల కోసం పోరాడారన్నారు. అయన చూపిన మార్గంలో నడవాలని, ఆన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ధైర్యంగా ఎదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మంగళి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, క్రిష్ణానాయక్, తాళ్లపల్లి నర్సింలు, పెద్దోళ్ల దయాకర్, కరికే మీనాక్షీ, దూత మల్లేష్, కురుమ సంఘం మండల అద్యక్షుడు కరికే వెంకటేష్, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, దేవర వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, మల్లేష్, గుత్తి శేఖర్, గుడిసె సంజీవ, గుడిసే విష్ణు, దండు సత్యనారాయణ, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**కొమరయ్య ఆశయాల సాధనకు కృషి చేద్దాం**

**మ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో కొమరయ్య తొలి అమర వీరుడుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ఆయన అశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అద్యక్షుడు కరికే వెంకటేష్, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, నాయకులు నత్తి క్రిష్ణారెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, పెంజర్ల అనంతరెడ్డి, బ్యాగరి నర్సింలు, తలారి యాదయ్య, చందు, మల్లేష్, దండు సత్యనారాయణ, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, వినోద్, అరవింద్, పాండు, వినోద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

**ట్యాంక్‌బండ్‌పై కొమరయ్య విగ్రహం పట్టాలి**

**కొడంగల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి అంబేద్కర్ యువజన ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమరయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని, కొడంగల్ పట్టణంతో పాటు, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాలను ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. కొమరయ్య పోరాట స్పూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో కడవెంటి గడ్డపై రజాకార్ల తూటాలకు ఎదురొడ్డి కొమరయ్య వీరమరణం పొందారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిన కొమరయ్య శత్రువుల గుండెల్లో నిదురపోయారని, ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ మధు, బండ శ్రీనివాస్, రుద్రారం వెంకటయ్య, కాశప్ప, కొండ శ్రీను, వెంకట్, భీరప్ప, మల్లప్ప, రాములు, మల్లేశం, సతీష్, నరసింహులు, మాఫీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ చైతన్యపు జ్వాల కొమరయ్య**

**షాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ చైతన్యపు జ్వాల దొడ్డి కొమురయ్య అని ఆయనను ఆదర్శంగా తీసుకోవలని కురుసంఘం మండల అధ్యక్షుడు మద్దూర్ పాండు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా షాబాద్ కురుమ సంఘం నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారి విదానానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిగూడ సర్పంచ్ చెన్నయ్య, సంఘం. నాయకులు రాపోల్ నర్సింహులు, చందిప్ప జంగయ్య, సంజీవ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సబితా ఇంద్రారెడ్డి



కొమరయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న కురుమ సంఘం నాయకులు



కొమురయ్య చిత్రపటానికి నివాళు ఆర్పిస్తున్న సంఘం నాయకులు



నాగారంలో నివాళులు అర్పిస్తున్న మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

**సబ్బండ వర్గాల పెన్నిధి**

కీసర, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: దొడ్డి కొమరయ్య సేవలు మరువలేనివని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కొమరయ్య జయంతి వేడుకలలో ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోరాట స్పూర్తి నింపాలనే ఆశయంతో సబ్బండ వర్గాల జనాన్ని ఏకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం భాస్కర్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ క్రిష్ణ, మాజీ కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే బ్రహ్మోత్సవాలు విజయం

**షాద్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా నాయకులు, మతాలకు అతీతంగా మానవత్వవాదులు.. జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రత్యేకతను నిలబెడుతూ బ్రహ్మోత్సవాల విజయోత్సవానికి దోహదపడ్డారని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల విజయవంతం అనంతరం శుక్రవారం భక్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బక్కని మాట్లాడుతూ పార్టీలు ఏవైనా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వచ్చి ఈ కార్యక్రమాలలో పాల్గొని ఐక్యతను చాటుతున్నారని తెలిపారు. ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం లేని ఆలయంగా ఈ ఆలయం గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గత ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, సి.ప్రతాప్ రెడ్డి తదితరులు ఆలయ ఉత్సవాలకు సహకరిస్తున్నారని అన్నారు. ఆనాటి సవై వెంకట్ రెడ్డి చూపించిన మార్గంలోని ఈరోజుకు మతాలకు అతీతంగా ఇక్కడ ఎలాంటి వివాదాలు లేకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సాయిశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, ఒగ్గు కిషోర్, కానుగు అంతయ్య, నర్సింలు గుప్తా, అంజయ్య, భూపాల్, బాల్ రెడ్డి, యాదయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

# మహనీయుల జయంతి వేడుకలకు ఏర్పాట్లు చేయండి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఈనెలలో జరుగనున్న మహనీయుల జయంతి వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఘట్‌కేసర్ మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులు ఘట్‌కేసర్ డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఈనెల 5న యంనంపేట్ చౌరస్తా దానో కంపెనీ ముందు బాబుజగ్జీవన్‌రాం 118వ జయంతి, 11న మహాత్మా జ్యోతిరావుపూలే 199వ జయంతి, 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి నిర్వహించనున్నట్లు వారు డీసీకి తెలియజేశారు. ఈసందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాళలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, సభలు, సమావేశాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జయంతుల కార్యక్రమాల నిర్వహణకు సహకరించి విగ్రహాల పరిసరాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఉత్సవాల కమిటీ సభ్యులు మేకల దాసు, కదుపొల్ల మల్లేశ్, ఇరిటం శ్రీనివాస్, బర్ల రాధాకృష్ణలు డీసీని కోరారు.



ఘట్‌కేసర్ సర్కిల్ డిసి వాణిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉత్సవాల కమిటీ నాయకులు

# జియాగూడ అనధికారిక కబేళా మూసివేత..

**కార్వాన్,ఏప్రిల్ 2(ప్రభాతవార్త)** జియాగూడలోని పాతబస్తీ చారిత్రాత్మక పాత కబేళా ఎదురుగా మూసీనది ఒడ్డున కొనసాగుతున్న అనధికారిక మేకల వధశాలలను జీహెచ్ఎం సీ వెటర్నరీ అధికారులు మూసివేశారు.జంటనగరాలతో పాటు ఆసియా ఖండంలోనే అతి పెద్ద మేకలమండిగా చారిత్ర పుటలకెక్కి ప్రఖ్యాతి గాంచిన జియాగూడ మేకల మండిని రెండు దశాబ్దాల క్రితం తెదేపా హయాంలో మూసివేసిన విషయం పాఠకులకు తెల్సిందే,కాగా దీన్ని ఘట్కేసర్ ప్రాంతంలోని చెంగిచెర్లలో అత్యధునాతనంగా సకల హంగులతో నిర్మితమైన ఆధునిక వధశాలకు తర లించారు.జియాగూడ కబేళాపై జీవనోపాధిని ఏర్పరచు కొని ఎన్నో ఏండ్లుగా వృత్తిపై ఆధారపడిన ఆరెకటికలు, గొల్లకురుమలు,యాదవులు,జమైతుల్ ఖురేషీలు,దళిత తదితర వర్గాలకు చెందిన సుమారు 2వేల కుటుంబాలు నాడు ఆందోళనకు దిగాయి.అప్పట్లో ప్రభుత్వ స్పందన కారణంగా నాటి నుంచి నేటి వరకు జియాగూడ పాత మేకలమండి ఎదురుగా వందపీట్ల జాతీయ బైపాస్ రోడ్డుకు ఆనుకొని మూసీనదికి పక్కన అనధికారికంగా ఇంత కాలం నిర్వహిస్తున్నారు.మేకల వధశాలవళ్ళ వాటి వ్యర్థాలు,రక్తం,కుళ్లిపోయిన,చనిపోయిన జీవాలను ఏకంగా కొంత మంది రోడ్డు ప్రక్కన,మరికొందరు పక్కనే ఉన్న మూసీనది లోకి వదులుతున్నారని,నది,పరీవాహక ప్రదే శాలు కలుషితమౌతున్నాయంటూ ఫిర్యాదులు వెల్లువెత్త డంతో చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్,వెటర్నరీ గోల్కొండ జోన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పిరామ కృష్ణా రావు,వెటర్నరీ ఆఫీసర్ కార్వాన్ వార్డు మహజన్ గోపాల్,ఎన్ఫోర్స్మెంట్ టీమ్,వెటర్నరీ సిబ్బంది కలిసి మూసివేయించారు.పరిసరాల్లో కొనసాగుతోన్న మి నీ స్లాటర్ హౌజ్లను కూడా మూసివేశారు.ప్రభుత్వ అను మతితో కొనసాగుతున్న మేకలు,గొర్రెల క్రయవిక్రయాలు మాత్రం కొనసాగుతున్నాయి.జియాగూడ మోడ్రన్ స్లాటర్ హౌజ్ గా ప్రభుత్వం ఆధునికీకరణకు గ్రీన్సిగ్నల్ ఇవ్వ డంతో పాటు నిధులు కూడా మంజూరు చేసి టెండర్లు పిలు స్తామని వారు పేర్కొన్నారు.





మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## జాకారం మృతి పార్టీకి తీరని లోటు

**నందిగామ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ నేత జాకారం చిరంజీవి (57) మృతి పట్ల షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు. శుక్రవారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో చిరంజీవి భౌతిక కాయానికి నివాళులర్పించారు. చిరంజీవి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం. శివ శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ బసవరాజ్, సర్పంచ్ తనయుడు గోవు రవి కుమార్, మాజీ సర్పంచ్ ఏనుగొండ రమేష్ గౌడ్, సిడి తండా సర్పంచ్ గబ్రు చౌహాన్, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

## పేదలకు పెద్ద దిక్కుగా సిఎం రేవంత్

**నందిగామ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో సర్పంచ్ గోవు అంజమ్మ నేతృత్వంలో చెన్నమ్మ అనే నిరుపేద నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం ప్రారం భిం చారు. అనంతరం చెన్నమ్మకు చీర సారె పెట్టి ఆశీర్వదించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని, పేదలకు పెద్ద దిక్కుగా ఉండి వారిని సుదీర్ఘ కష్టాల నుంచి గట్టెక్కిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

**మూడు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు**

మూడు రోజుల క్రితం నందిగామలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను స్థానిక వృద్ధురాలు లక్ష్మమ్మ రేషన్ కార్డ్ కోసం మొరపెట్టుకుంది. వృద్ధురాలి దీనావస్థకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే రేషన్ కార్డును మంజూరు చేయించారు. శుక్రవారం లక్ష్మమ్మకు రేషన్ కార్డు అందజేసి ఆమెకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సాయానికి ఆమె కృతజ్ఞతలు చెప్పింది.



నందిగామలో వృద్ధురాలికి రేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే

మందుల సామ్యూల్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

పోటో: 3 జిటికె 2 జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కరుణాకర్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త: ఎమ్మెల్యే మందుల సామ్యూల్ క్రైస్తవ మతానికి చెందినవారు కావడంతో బిజెపి నాయకులపై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును రద్దుచేయడంతో పాటు ఎమ్మెల్యే కులధృవీకరణ పత్రాన్ని కూడా రద్దు చేయాలని కోరుతూ బిజెపి ఎస్సీ మోర్చ నాయకులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఇంటిపై దాడి చేసినట్లుగా పలువురు బిజెపి నాయకులపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారని, క్రైస్తవ మతానికి చెందిన శామ్యూల్ ఎస్సీ కుల దృవీకరణ పత్రంతో ఎస్సీ రిజర్వ్‌డ్ ఎమ్మెల్యే స్థానంలో గెలుపొందారని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ ధృవపత్రం ఇతర మతాలలో చేరితే కుల పత్రం రద్దు అవుతుందని పేర్కొన్నారు. బిజెపి నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును తొలగించి, ఆయన కులదృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని వారు కోరారు. బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు క్రాంతికిరణ్ నాయకత్వంతో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కప్పరగల్ల కరుణాకర్ రాంచందర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు కాంచన కృష్ణ, కపిల్, చుక్కల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులుగా మహేశ్‌గౌడ్ నియామకం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా వేముల మహేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు టీపీసీసీ అధ్యక్షులు-ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆయన నియామకపు ఉత్వర్వులు జారీ చేశారు. డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆమోదంతో జంబో జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయగా టిపిసిసి నుంచి నియామకం పేర్లను విడుదల చేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులుగా కొనసాగుతున్న మహేశ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌కు చెందిన మహేశ్‌గౌడ్ గతంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్‌గా, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వివిధ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.



## కెపిహెచ్‌బి కాలనీలో ఘనంగా శోభాయాత్ర...

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

శ్రీ హనుమాన్ జయంతి కార్యక్రమం కూకట్‌పల్లి నియోజకవర్గంలో గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి కాలనీలోను హనుమాన్ శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్‌బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద రామసేన కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధి ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శోభా యాత్రకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

తండ్రి మాటని జవదాటని శ్రీరాముడు పితృ వాక్య పరిపాలకుడు అని అలాంటి రాముడి సేవకుడిగా హనుమంతుడి సేవలు అందరికీ అనుసరణీయ మనీ ఈ సందర్భంగా బండిరమేష్ పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, రంగమోహన్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, గంధం రాజు, గోపాల్ చౌదరి, ఫణిందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలి

**ముషీరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** దళితులు అన్ని రంగాలలో అభివృద్ధిచెందే విధంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కృషి చేయాలని ఆ సమితి జాతీయ అధ్యక్షులు రాజుఉస్తాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి సమావేశంలో ఇటీవల నూతన కార్యవర్గంలో ఎన్నికైన జాతీయ, రాష్ట్ర కమిటీ నేతలకు ఆయన నియామకపత్రాలు అందచేసి, వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈసందర్భంగా రాజుఉస్తాద్ మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరించేందుకు సమితి నాయకులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో అనేక కుల సంఘాల భవనాలు పూర్తవుతున్నాయని, అంబేద్కర్ భవనంను మాత్రం ఇప్పటి వరకు ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన ఈ అంబేద్కర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు స్పందించి, అంబేద్కర్ భవన్‌ను కూడా పునర్నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడ దళితులకు అన్యాయం జరిగినా, సమితి నూతన కమిటీ నేతలు స్పందించి, బాధితులకు అండగా ఉండాలని కోరారు.

## నేడు బేలా చందూలాల్ జిబిపిఎస్ వార్షికోత్సవం

**చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పాతబస్తీ ఉప్పుగూడ లలితాబాగ్ జెండా వద్ద గల బేలా చందూలాల్ ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాల (జీబీపీఎస్) వార్షికోత్స వాన్ని ఈనెల 4వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశా ల ప్రధానోపాధ్యాయులు జె.హరి తెలిపారు. సమీపంలోని లలి తాంబ దేవాలయ మైదానంలో జరిగే వార్షికోత్స వానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.రోహిణి, బండ్లగూడ జోన్ ఉప విద్యాశాఖ అధికారి బి.వేంకటే శ్వర్లు, మండల ఉప పర్యవేక్షణాధికారి జి.విశ్వనాథం గుప్త, లలితా బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆజం అలీ షరీఫ్ తదితరులు హాజరైతారన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయని పేర్కొన్నారు.



కేశవగిరిపై గల శ్రీ చతుర్భుజ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న యువకులు

## చతుర్భుజ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

**చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయ ణగుట్ట కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం ఆవరణలో గల శ్రీ చతుర్భుజ ఆంజనేయ స్వామి ఆల యంలో హనుమాన్ జన్మదినోత్స వాలు భక్తిప్రపత్తులతో నిర్వహిం చారు. ఆలయ అర్చకులు కంజర్ల ప్రతాపాచార్యులచే అంజనీపు త్రునికి అభిషేకం, సింధూర, ఆకుపూజలు జరిగాయి. సమీప బస్తీ ల భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పటించారు. అర్చకస్వాములు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత 23 ఏళ్ళుగా చతుర్భుజ ఆంజనే యస్వామికి సేవలు చేస్తున్న జంపుల రంజిత్ కుమార్, రవి రాహుల్, యాదగిరి ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం ధ్వజస్తంభం వద్ద



అధికారులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

ఏర్పాటు చేసిన 20 అడుగుల శ్రీరాముడు, ఆంజనేయ స్వామిలతో కూడిన బ్యానర్ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సున్నం రాజ్‌మోహన్

**పురానాపూల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరిం చేందుకు గాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని మజ్లీస్ మాజీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. డివిజ న్‌లోని తన కార్యాలయంలో వాటర్‌వర్క్స్,జిహెచ్ఎంసి అధికారు లతో సమావేశం నిర్వహించారు.డివిజన్ అభివృద్ధి కోసం దాదాపు 20 సంవత్స రాలుగా కృషి చేస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు,మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ,చార్మినార్ నియోజకవర్గం మజ్లీస్ శాసనసభ్యులు జుల్ఫకర్ అలీ సహకారంతో డివిజన్‌లో మంచినీటి,మురుగునీటి పైపులైన్లతో పాటు విద్యుత్‌దీపాలు,రోడ్ల మరమ్మత్తులు చేయించడం జరుగు తుందన్నారు.ప్రజా సమస్యల



సమావేశంలో పాల్గొన్న జైన్ మునులు నమీ చంద్రసాగర్, నేమీ చంద్రసాగర్

పరిష్కరించేందుకుగాను ప్రజలకు తన కార్యాలయంలో అందు బాటులో ఉంటాన్నారు.ఈ కార్యక్ర మంలో మజ్లీస్ నాయకులు శ్రీనివాస్,మహిముద్‌ఖాద్రీ,అభిషేక్ సక్సే నా తదితరులు పాల్గొన్నారు.

## 5న 'మహా శతావధాన్' ప్రదర్శన

**సైఫాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి చెందిన యువ జైన్ సాధువులు తమ జ్ఞాపక శక్తితో ప్రపంచాన్ని అబ్బురప రిచే అవకాశం ఈ నెల 5వ తేదీన బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళ్యాణమండపంలో వచ్చింది. ఏకంగా 200 ప్రశ్నలకు తడుము కొకుండా సమాధానాలు చెప్పగల సామర్థత వారికి ఉంది. ఈ యువ జైన్ మునులచే అద్భుతమైన 'మహా శతావధాన్' ప్రదర్శన జైన్ ఇంటర్‌నేషనల్ విద్యాపీట్ ఆధ్వర్యంలో జరుగుతుంది. శుక్ర వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో విద్యా పీఠ్ ట్రస్టీ మోగేష్‌గాంధీ మాట్లాడుతూ లోక కళ్యా ణం, యువతకు ప్రేరణ కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఈ మహా శతావధాన్ 5వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులతోపాటు అధ్యాత్మిక వేత్తలు, పండితులు, వ్యాపారవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, న్యా యవాదులు, సమాజంలోని అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. అవధానంలో ప్రావీణ్యం సంపాదిం చిన యువ జైన్ మునులు నమీచంద్రసాగర్, నేమి చంద్రసాగర్‌లు ఈ మహా శతావధానల్‌లో పాల్గొంటారనన్నారు. ఈ సమావేశంలో విద్యాపీట్ ప్రతినిధులు ఆకాష్ గురూజీ, అక్షత్ జైన్, రిషబ్, అక్షిత్, ఆర్యన్ జైన్, ప్రానం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పత్రాలు అందజేత

**అడ్డగుట్ట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందిం చడంలో నిర్లక్ష్యం చేయొ ద్దని, ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్విని యోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీని వాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఇరువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 3.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది ఆర్థిక సమస్యలు, పేదరికం కారణంగా చాలా ఖరీదైన వైద్యాన్ని చేయించలేకపోతున్నారని అన్నారు. ము ఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం పొంది మెరుగైన వైద్యం చేయించాలని కోరారు.



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

# సాంస్కృతిక సారథి.. గుదిబండి వెంకటరెడ్డి

**చిక్కడపల్లి ఏప్రిల్ 3 ( ప్రభాతవార్త ) :** తెలుగు సాం స్కృతిక రంగానికి గుదిబండి వెంకటరెడ్డి అందించిన సేవలు మరువలేనివని, ఆయన నిరంతరం కళల కోసమే తపించిన సాంస్కృతిక కృషీవలుడు అని పలువురు ప్ర ముఖులు కొనియాడారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యా గరాయ గానసభ ప్రధాన వేదికపై కళా విపంచి, జి.వి. ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత వి.వి.రాఘవ రెడ్డి, రామరాజు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వెం కటరెడ్డి 85వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆరాధన కల్చరల్ అసోసియేషన్ స్థాపక అధ్యక్షుడు లోకం కృష్ణయ్యకు "జి.వి.ఆర్ స్మారక నగదు పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు విజయబాబు పురస్కారాన్ని అందజేస్తూ.. కృష్ణయ్య, వెంకటరెడ్డి ద్వయం తెలుగు రా ష్ట్రాల్లో కళా వికాసానికి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. రసమయి సంస్థ అధినేత డాక్టర్ రాము మాట్లాడుతూ వెంకటరెడ్డిని ఒక క్రమశిక్షణ కలిగిన "సాంస్కృతిక సైనికు డుగా అభివర్ణించారు. సభకు అధ్యక్షత వహించిన యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ.. అవార్డు గ్రహీత కృష్ణయ్య స్నేహశీలి అని, అందరినీ కలుపుకుని పోయే తత్వమే ఆయనను ఈ స్థాయికి చేర్చిందని ప్రశం సించారు.వేదికపై వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, కిన్నెర సంస్థ స్థాపక



త్యాగరాయగసభ లో కళా విపంచి, జి.వి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత వి.వి.రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేసిన దృశ్యం

కార్యదర్శి రఘురాం, సత్కాలా భారతి సత్యనారాయణ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, కళా పత్రిక సంపాదకులు మహ్మద్ రఫీ, రామరాజు శ్రీనివాసరావు, అభినందన భవాని తది తరులు వెంకటరెడ్డితో తమకున్న అనుబంధాన్ని పంచుకు న్నారు. రాఘవరెడ్డి, పెదూరి వెంకటదాసు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూశారు.

**విజయబాబు వ్యాఖ్యలపై విస్మయం:**

కాగా, ఇదే వేదికపై విజయబాబు మాట్లాడుతూ.. ఇటీవ ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన కళారత్న ఉగాది పురస్కారాలపై చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యా యి. సంబంధం లేని చోట కుల ప్రస్తావన తీసుకురావ డం పట్ల సభకు హాజరైన కళాకారులు, ప్రేక్షకులు విస్మ యం వ్యక్తం చేశారు. గతంలో బాధ్యతాయుతమైన సం పాదకుడిగా, అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన.. ఇటువంటి గౌరవప్రదమైన వేదికపై ఇట్టి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని పలువురు అభిప్రాయపడ్డారు.

# అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా ప్రకటించాలి

-బ్రాహ్మణులపై మందకృష్ణ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

-బ్రాహ్మిన్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:**

అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు వెంటనే ప్రకటించాలని బాహ్మిన్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్ కోఆర్డినేటర్ బసవరాజు శ్రీనివాస్ డిమాం డ్ చేశారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ దేవాలయాలలో పూజా విధానం నుండి పూజా రులుగా బ్రాహ్మణులను తీసివేయాలని, బ్రాహ్మణులు పూజారిగా పేటెంట్ కలిగి వున్నారా అంటూ ఎమ్ఆర్‌పి ఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను రాష్ట్రంలోని అన్ని బ్రాహ్మణ సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తూ వెంటనే వాక్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.భారతప్రభుత్వము నుండి పద్మశ్రీ పొంది సమాజములో అసమానతలు సృష్టించే విధంగా మాట్లాడటం శోచనీయమని వెంటనే కృష్ణ మాదిగ పద్మ శ్రీ అవార్డు రద్దు చేయాలని కోరారు. యుగయుగాలుగా దేవాలయాలలో పూజారులుగా పనిచేస్తున్నది, వేదాలు చదువుతున్నది, నేర్పుతున్నది బ్రాహ్మణులేనని గుర్తుచేసా రు. ఈనాటికి దేశములో సనాతన ధర్మము పరిడవి ల్లటానికి, హిందూధర్మం, సంస్కృతీ సాంప్రదాయాలు నిలబడివున్నాయంటే అందుకు బ్రాహ్మణులే కారణమని



సమావేశంలో అభివాదం చేస్తున్న బ్రాహ్మణ సంఘాల నాయకులు

సమావేశములో పాల్గొన్న రాఘవేంద్రశర్మ ,గోపాల కృష్ణ మాచార్యులు, వాసుదేవశర్మ,నారయణం చక్రవర్తిశ ర్మ, రామచంద్రమూర్తి తదితరులు గుర్తుచేసారు. సమాజ ములో అసమానతలు పోయి సమానత్వం రావా లంటే ఏళ్ళ తరబడిగా వున్న రిజర్వేషన్ల కొనసాగింపును ప్రభు త్వాలు పున పరిశీలించాలని బ్రాహ్మణులకు కూడా అట్రా సిటీ చట్టం తేవాలన్నారు. సమాజములో బ్రాహ్మణుల గౌరవానికి భంగం కలిగించాలని ప్రయత్నిస్తే చూస్తూ కూర్చోలేమని హెచ్చరించారు. మతం మార్చుకుని రిజర్వే షన్లు అనుభవిస్తూ రెండుమతాలకు దెబ్బకొడుతున్న దళిత క్రైస్తవుల వైనాన్ని హైందవ కులాల వారు గమ నించాలని కోరారు. ఈసమావేశములో ఈసమావేశములో, బాస్‌టీం సభ్యులు, ఎం.వి.శాస్త్రీ, సుబ్బారావు, లక్ష్మీ నా రాయణ, దేశాయ్, రాఘవరావు, ప్రమోద్, జ్యోతి, గంగేశ్వర్, కైలాష్, శ్రీనివాసరావు, సుధాకర శర్మ, బాలసాయి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ టెన్నిస్ జట్టుకు నగర క్రీడాకారుడు హృతిక్ నాయకత్వం

**హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ;**

చెంగిచర్లలోని శ్రీ కనకదుర్గనగర్ కాలనీకి చెందిన యు వ టెన్నిస్ క్రీడాకారుడు హృతిక్ 2026 జూనియర్ డేవిస్ కప్ ఆసియా/ఓషియానియా ఫైనల్ క్వాలిఫయింగ్ ఈవెం ట్‌కు భారత్ నం.1 ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ట్రయ ల్స్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌లన్నింటిలో విజయం సాధించి హృతిక్ ఈ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ జట్టులో ఇతర సభ్యులుగా రిభవ్ సరోహా, తవీష్ ఎంపిక కాగా, జట్టుకు కోచ్‌గా రాణా బెనర్జీ వ్యవహరించనున్నారు. హృతిక్ ప్రస్తుతం హైదరాబాద్ హబ్సిగూడలోని ట్రినీటీ చాలెంజర్స్ టెన్నిస్ అకాడమీలో కోచ్‌లు హెన్రీ ప్రవీన్, రామకృష్ణ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నాడు. మాజీ డేవిస్ కప్ క్రీడాకారుడు విష్ణువర్ధన్ ఆయనకు మెంటర్‌గా మార్గదర్శనం చేస్తున్నారు. ఎంపిక ట్రయల్స్‌లో హృతిక్ అద్భుత ప్రదర్శన కనబరిచి హర్యానాకు చెందిన తవిష్‌పై 6-4, 6-3, పరంజయ్‌పై 7-5, 6-1, చండీగఢ్‌కు చెందిన రిభవ్‌పై 6-2, 6-0, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లక్ష్యపై 6-4, 6-2, హర్యానాకు చెందిన దివేయ్‌పై 6-0, 6-2 తేడాతో విజయం సాధించాడు. ఈ ఎంపిక ట్రయల్స్‌ను అల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెలలో మార్చి 28 నుంచి 31 వరకు డెల్టా స్టేడియంలో నిర్వహించారు. ఈ



కార్యక్రమాన్ని గౌరవ కార్యదర్శి జనరల్ అనిల్ ధూపర్ సహా సీనియర్ అధికారులు పర్యవేక్షి ంచారు. ఓటమి లేకుండా అద్భుత ప్రదర్శనతో హృతిక్ జాతీయ ఎంపికల్లో నం.1 స్థానం దక్కించుకున్నాడు. ఇటీవల గురుగ్రామ్‌లో జరిగిన ఐటిఎఫ్ జూనియర్ టోర్నమెంట్‌లో సింగిల్స్ మరియు డబుల్స్ టైటిళ్లు గెలుచుకోవడం ద్వారా తన ప్రతిభను మరింత నిరూపించాడు. భారత్ జట్టు మే 18 నుంచి 23, 2026 వరకు శ్యామ్‌కెంట్‌లో జరగనున్న జూని యర్ డేవిస్ కప్ ఆసియా/ఓషియానియా ఫైనల్ క్వాలిఫ యింగ్ ఈవెంట్‌లో పాల్గొననుంది. హైదరాబాద్‌కు చెందిన ఈ యువ క్రీడాకారుడు జాతీయ స్థాయిలో సత్తా

## నేడే జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో పంట మార్పిడిపై రైతు ప్రతినిధులతో సదస్సు

-రైతుల అభిప్రాయాలకి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి

-ఉపకులపతి అల్దాస్ జానయ్య

**అత్తాపూర్ ఏప్రిల్3,ప్రభాతవార్త :** పంటమార్పిడి ప్రాముఖ్యత ని దృష్టి లో ఉంచుకొని రైతు సంఘాల ప్రతి నిధులు, అభ్యుదయ రైతులు, శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యా లయంలో నేడు(శనివారం) విస్తృత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలి పారు. శుక్రవారం ఉపకులపతి జా నయ్య మాట్లాడుతూ... ప్రస్తుతం వ్యవసాయలో వస్తున్న మార్పులని దృష్టిలో ఉంచుకుని అధిక దిగుబడి,



ఉత్పత్తి అనే విధానం తో పాటు ఆరో గ్య కరమైన ఆహార ఉత్పత్తి అనే వి ధానంతో వ్యవసాయ రంగం ముం దుకు వెళ్లాల్సి ఉందని వివరించా రు.ఆరోగ్యకరమైన ఆహారవ్యవస్థ కు పునాది పంటల మార్పిడే అని అయ న అభిప్రాయ పడ్డారు. అదే విధంగా వివిధ రసాయనాల వాడకాన్ని గణనీ యంగా తగ్గించాల్సిన అవసరం పేర్కొన్నారు. ఈ పంటల మార్పిడిని ప్రోత్స హించడం పై రైతుల అభిప్రా యాలను సేకరించడం కోసమే ఈ సదస్సు ని నిర్వహిస్తున్నామని తెలి పారు. దీనిలో రైతులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెల్ల డించిన సూచనలు, అభిప్రాయాలని క్రోడీకరించి పంట మార్పిడి ప్రోత్సా హానికి ఏ రకమైన విధానాలు రూ పొందించాలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు.

## పార్టీని నమ్ముకుంటే ప్రతి ఒక్కరికి భవిష్యత్తు : బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

పార్టీ తల్లి లాంటిదని పార్టీ కంటే వేరే ఎవరు ఎక్కువ కాదని పార్టీ అభివృద్ధి కో సం పని చేస్తే వ్యక్తిగత అభివృద్ధి కూడా సాధ్య మని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కూక ట్‌పల్లి నియోజకవర్గం నుంచి వివిధ స్థాయిలో పదవులు పొందిన 11 మంది నాయకులతో పాటు వివిధ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు. వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జిల్లా పార్టీ పదవుల్లో నియామకం కోసం నియోజకవర్గంలో కులాలు, మతాలు, సీనియా రిటీ సిన్సియారిటీ హానెస్టీ వంటి ఎన్నో గుణగణాలను పరిగణలోకి తీసుకొని పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. పదవులు పొందిన వారు సైతం భవిష్యత్తులో పార్టీ కోసం సైనికుల మాదిరి కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందర్నీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమ స్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.



బండి రమేష్‌ను సన్మానించిన దృశ్యం

## శోభిల్లుతున్న

## తెలంగాణ ప్రజాకళ వైభవం

**రవీంద్రభారతి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** తెలంగాణ అస్తిత్వాన్ని, కళావైభవాన్ని తరతరాలకు చాటిచెప్పే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రాంగణంలోని పాల్కురికి సోమన్న మూల (ఘంటసాల కళామందిరం)లో 99 రోజుల సాంస్కృతిక కళాప్రదర్శనలతో తెలంగాణ ప్రజాకళ వైభవోపేతంగా శోభిల్లుతోంది. ఏప్రిల్ 1నుండి 99రోజులపాటు నిర్విరామంగా జరుపతలపెట్టిన ఈ సుదీర్ఘ కళాయజ్ఞంలో భాగంగా మూడవరోజు రాత్రి పెద్దపల్లి రాజ్‌కుమార్ బృందంచే ఒగ్గుడోలు ప్రదర్శన; నాగర్ కర్నూల్ ప్రఖ్యాత హరికథ భాగవతార కళాకారిణి, పలు ప్రతిష్టాత్మక పురస్కారాల గ్రహీత పద్యాలయ ఆచార్య బృందంచే విశ్వామిత్ర యాగ సంరక్షణ హరికథ గానం అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులకు నేత్రపర్వం కావించాయి.

# 7న బస్ భవన్ బచావో.. టిజిఎస్ఆర్టీసీ జెఎసి పిలుపు

**చిక్కడపల్లి ఏప్రిల్ 3 ( ప్రభాతవార్త ) :** బస్ భవన్‌ను ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడాన్ని నిరసిస్తూ ఈ నెల 7వ తేదీన బస్ భవన్ బచావో కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ శుక్రవారం పిలుపునిచ్చింది. ఆర్టీసీ ఆస్తులను కాపాడుకో వడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణ యించింది. శుక్రవారం జరిగిన జేఏసీ సమావేశంలో చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి. మోలానా తదితరులు మాట్లాడారు. దశాబ్దాలుగా ఆర్టీ సీ కార్యకలాపాలకు నిలయమైన బస్ భవన్‌లోని బిబ్లాక్‌ను జీఎస్‌టీ, ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగాలకు కేటాయిస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా జీవో జారీ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిం చారు. ఏపీ ఆర్టీసీకి కేటాయించిన ఎబ్లాక్ తాళాలను అధికారు లు పగులగొట్టి లోపలికి ప్రవేశించడాన్ని జేఏసీ తప్పుపట్టింది. షెడ్యూల్9లో ఉన్న ఉమ్మడి ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తి కాలేదని, కార్పొరేషన్ ఆస్తులపై ప్రభుత్వానికి పూర్తి అధికారం లేకపోయినా బలవంతంగా స్వాధీనం చేసుకోవడం సరికాదని



ప్రసంగిస్తున్న టీజీఎస్ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి,

నేతలు పేర్కొన్నారు. ఆర్టీసీ ఆస్తులను అన్యాక్రాంతం చేయ డం వెనుక సంస్థను ప్రైవేటీకరించే కుట్ర ఉందని వారు ఆరో పించారు. ఏప్రిల్ 7న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్మి కులందరూ ఐకమత్యంతో ఖిబస్ భవన్ బచావోఖిలో పాల్గొ నాలని, అదే రోజు రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద గేటు ధర్నా లు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని జేఏసీ పిలుపు నిచ్చింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కత్తుల యాద య్య, సుద్దాల సురేష్, బి. యాదగిరి, జె. రాఘవులు, కమ లాకర్ గౌడ్, డి. గోపాల్, బుద్ధ విశాల్ పాల్గొన్నారు.

## వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : సిఐ రవికుమార్

**గోషామహల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభా అనుగుణంగా వాహనాదారులు ట్రాఫిక్‌నియమ నిబంధనలను పాటించాలని గోషామహల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కోరారు.హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమీషనర్ జోయల్ డేవిస్(ఐపిఎస్)ఆదేశాల మేరకు శుక్రవారం గోషా మహల్ ట్రాఫిక్ పోలీసులు సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ముస్లీంజంగ్‌పూల్‌చౌరస్తా,గోషామహల్ తదితర ప్రాం తాల నుంచి సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్న వాహ నాదారులను అదుపులోకి తీసుకుని వారి ద్విచక్రవాహనాలపై ఉన్న చలాన్లు పరిశీలించి వారికి చల్లాన్లు అందచేశారు. ఈసం దర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాదారులు,త్రిచక్రవాహనాలు,కార్ల నడిపించే డ్రైవర్లు సెల్‌ఫోన్లు మాట్లాడుకుంటూ వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురై అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ముఖ్యంగా సెల్‌ఫోన్ డ్రైవింగ్ చాలాప్రమాదకరమన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాల్సిన అవసరం కూడా ఎంతైనా



సెల్‌ఫోన్ డ్రైవర్ వాహనాదారులకు చల్లాన్లు అందచేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఉందన్నారు.హెల్మెట్‌తోపాటు డ్రైవింగ్ లైసన్స్,ఆర్.సి, పోలుష్యన్ సర్టిఫికెట్ కూడా వెంట పెట్టుకుని వాహనాలను నడిపించాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించా లని,లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐలు శ్రీనయ్య పర్వతాలు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కాలనీ అధ్యక్షులుగా తేలు కుంట సతీష్ గుప్తా



కాలనీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తేలు కుంట సతీష్ గుప్తా

**కంటోన్మెంట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** కంటోన్మెంట్, 5 వ వార్డ్, వాసవి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా తేలు కుంట సతీష్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం కాలనీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా మనుసానిపల్లి అమర్నాథ్, కార్యదర్శిగా మణిగండ్ల శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా కర్మూరి మూరి వెంకటేష్,కోశాధికారిగా మాజేటి రాజేష్, కార్య వర్గ సభ్యులుగా ఏ మనోజ్ కుమార్ జి రాంబాబు, టి రాకేష్, టి వీరేష్ లింగం లు ఎన్నికయ్యారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది. వాసవి నగర్ కాలనీ అధ్య క్షులుగా తేలుకుంట సతీష్ గుప్తా 4 సార్లు బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాసవి నగర్ కాలనీ వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాలనీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు తనకు అప్పగించిన బాధ్యతల ను వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి

**కంటోన్మెంట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా అంజయ్యనగర్‌లోని ఆ యన విగ్రహానికి పు ష్పాంజలి ఘటించా రు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గజ్జెల నాగేష్ పాల్గొన్నారు. కొముర య్య జీవితం పోరాటం, స్వాభిమానం, పీడితుల కోసం న్యాయం యొక్క ప్రతీక గా నిలిచారని కొనియాడారు. ఆయన స్ఫూర్తి, సమానత్వం కో సం పోరాడాలని, ప్రజల పక్షాన నిలవాలని ఎల్లప్పుడూ ప్రేరణ ఇస్తుందన్నారు.



దొడ్డి కొమురయ్యకు నివాళులు అర్పిస్తున్న నేతలు

## అనారోగ్య బాధితులకు సిఎం సహాయనిధి వరం



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్3 ప్రభాతవార్త**

ఆర్థిక ఇబ్బందుకుతోడు అనారోగ్యం బారినపడి చికిత్స పొందే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని భారత రాష్ట్రసమితి కుత్బుల్లాపూర్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ అన్నారు. కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌కు గతంలో ఇద్దరు లబ్దిదారులు తోటనాగేశ్వరరావు తండ్రి రామ దాసుకు ఒకలక్ష యాభైవేల రూపాయల ముఖ్యమంత్రి సహ యనిధితోపాటు ,రంగారెడ్డినగర్‌కు చెందిన ఎం.నర్సింగ్ రావు తండ్రి ఆనంద్‌కు రెండులక్షల రూపాయలను మంజూరీ చేయిం చారని తెలిపారు. వీరికి శుక్రవారం చింతల్‌లోని ఎంఎ ల్‌ఏ పార్టీ కార్యాలయంలో ఎల్‌ఓసిలను లబ్దిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా భారతరాష్ట్రసమితి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, జల్థాలక్ష్మినాథ్, డివిజన్ ప్రధానకార్య దర్శి సత్తిరెడ్డి, నాయకులు సుధాకర్, బోలోజు కిశోర్‌చారి, ఏర్వ సాయికిరణ్(బంటి), ఎం.డి. నసీరోద్దీన్, ఆంజనేయులు, రమణారెడ్డి, కొత్త నర్సింహ్మారెడినడ, కళ్ళం శ్రీనివాస్, రహీం, అల్లాఉద్దీన్, డి.జె.రమేష్, తిమ్మయ్య, రాంచదర్, ఆనంద్, నార్లకంటి బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్‌గా తేజస్వి

**హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం ఖైరతాబాద్ జిల్లా చైర్మన్‌గా డా. తేజస్వి నియమితులయ్యారు. శుక్రవారం గాంధీభవన్‌లో రాష్ట్ర డాక్టర్ సెల్ చైర్మన్ డా.యం.రాజీవ్ ఆమెకు నియామక పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.తేజస్వి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞ తలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు కృషి చేస్తానని, తనపై పెట్టిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆమె తెలిపారు.

## అదృశ్యమైన చెత్త సేకరణ కార్మికుడి హత్య

**ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రెండు నెలల క్రితం అదృ శ్యమైన ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచర్ల గణేష్‌నగర్ నివాసం ఉంటున్న పండిపాటి బక్కయ్య (33) ఆదిభట్ల ప్రాంతంలో జీహెచ్ఎంసీ చెత్త సేకరణ పని చేస్తు న్నాడు. గతేడాది డిసెంబరు 30న ఇంటి నుంచి పనికి వెళ్లి తిరిగి రాలేదు. జనవరి 21న కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మేడిపల్లి ఎస్ఐ ఉదయభాస్కర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు అనుమానంతో బక్కయ్యతో పని చేసే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. తామే హత్య చేసి కొర్రెముల బాచారం వద్ద ఉన్న మూసీ వంతెన వద్ద పడేసినట్లు వారు అంగీకరించినట్లు తెలిసింది. గురువారం మేడిపల్లి ఎస్ఐలు ఉదయభాస్కర్, నర్సింగ్‌రావు నిందితులను తీసుకుని వంతెన వద్దకు వెళ్లి గాలించి ఓ సంచిలో ఉన్న ఎముకలను స్వాధీనం చేసుకున్నారు. బక్క య్యకు ఆదిభట్లలో చెత్త సేకరణ ప్రాంతం ఎక్కువగా ఉంది. అందులో సగం ఏరియా తమకు ఇవ్వాలని నిందితులు అడు గుతున్నారని, ఇవ్వకపోవడంతో హత్య చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. నిందితుడు అదృశ్యమై రెండు నెలలు గడిచి నా పోలీసులు సకాలంలో విచారణ చేయకపోవడం వల్లే హత్య కు గురైయ్యాడని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మేడి పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీడియోలు చూపించి.. లైంగిక దాడికి యత్నించి..!

- గదిలో నిర్బంధించిన హెడ్ చెఫ్‌పై ఫిర్యాదు చేసిన మహిళా చెఫ్

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

మద్యం తాగించి, అసభ్యకర వీడియోలు చూపించి ఒక చెఫ్‌పై లైంగిక దాడికి యత్నించిన హెడ్ చెఫ్‌పై ఫిల్మ్‌నగర్ ఠాణాలో కేసు నమోదైంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫి ల్మ్‌నగర్ ప్రాంతంలో నివసించే ఒక మహిళా చెఫ్ గచ్చి బౌలిలోని ఒక రెస్టారెంట్‌లో చెఫ్‌గా పనిచేస్తుంది. గత వారం రోజులుగా అనారోగ్యంతో ఉండటంతో ఆమె విధులకు హాజరు కావడం లేదు. ఈ క్రమంలోనే రెస్టారెంట్‌లో పనిచేసే హెడ్ చెఫ్ శ్యాం గురువారం ఫోన్ చేసి స్టాఫ్ మీటింగ్ ఉందని, ఫిల్మ్‌నగర్‌లోని తన ఇంట్లో ఏర్పాటుచేస్తున్నానని, హాజరుకా వాలని సూచించాడు. ఈ క్రమంలోనే అతని ఇంటికి మహిళా చెఫ్ వెళ్లగా ఆమెకు బలవంతంగా మద్యం తాగించి అశ్లీల వీడి యోలను చూపించి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నం చేశా డు. ఆమె నిరాకరించడంతో కోపంతో ఛాతి, కడుపు భాగాల్లో తన్ని గదిలో బంధించాడు. అనంతరం గదిలోకి వచ్చిన అత న్ని తోసేసి బయటకు వచ్చిన ఆమె అర్ధరాత్రి దాటిన తరు వాత 12.30 గంటల సమయంలో 100కు సమాచారం అం దించింది. దీంతో పోలీసులు మహిళా చెఫ్ వద్దకు చేరుకున్నా రు. ఆమె ఫిర్యాదు మేరకు సెక్షన్ 75, 127(2), 18(1) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న మహిళ అరెస్టు

-7.5 గ్రాముల కొకైన్ సీజ్

**బేగంపేట ఏప్రిల్ 3,ప్రభాతవార్త :**

ముంబై నుంచి హైదరాబాద్ కు మాదక ద్రవ్యాలు తీసుకు వచ్చి విక్ర యించే నైజీరియన్ మహిళ జేమ్స్ టెస్లింగ్ యామ్యూ నల్ (34)ను అదు పులోకి తీసుకుని విచారించగా ఆమె వద్ద రూ2.35లక్షల విలువ చేసే 7.5గ్రా ముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ముంబై నుంచి హైదరాబాద్‌కు నైజీరియన్ మహిళ డ్రగ్స్ తీసుకొస్తుందనే సమాచారం మేరకు సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య, ఎస్సై శివకృష్ణ సిబ్బంది వలపన్ని నిందితురాలిని పట్టుకు న్నారు.నైజీరియాకు చెందిన జేమ్స్‌టెస్లింగ్ యామ్యూనల్ (34)వద్ద ఉన్న 7.5కొకైన్ స్వాదీ.నం చేసుకున్నారు.ముంబై నుంచి ప్యారడైజ్ ప్రాంతంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రి ప్రాంతానికి వస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న సీఐ సౌజన్య,ఎస్సై శివకృష్ణ,కానిస్టేబుల్ రాజు, రవి,శిల్పకలసి కాపుగాసారు.ప్రయివేటు ఆస్పత్రి వద్దకు ఆటోలో వచ్చిన నైజీరియన్ మహిళను డీటీఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకు న్నారు.నిందితురాలి వద్ద ఐదు ప్యాకెట్లలో ఉన్న 7.5గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో గ్రాముకు రూ 15000లు చొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్ లో గ్రాము రూ 30వేలకు అమ్మడానికి డ్రగ్స్‌ రు తీసుకు వచ్చినట్లు విచార ణలో వెల్లడైంది.తదుపరి విచారణ నిమిత్తం నిందితురాలిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.కొకైన్ పట్టుకున్న డీటీఎఫ్ సికింద్రాబాద్ ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ సౌజన్యతో పాటు సిబ్బందిని హైదరాబాద్ డీసీ అనిల్‌కుమార్ రెడ్డి,ఏఎస్ శ్రీని వాసరావులు అబి నందించారు.



మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న నైజీరియన్